The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ " " ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౬

GOLKONDA PATRIKA

HYDERABAD (Dn) THURSDAY 5-10 33

ఒక వారము వెనువాత ప్రాశస్త్యముకోరినచో వెలకు పరిమితి లేదు

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౫ శ్రీముఖనామసం॥ ఆశ్వీయుజ బ॥ ౧ గురువారము ౫-౧౦-౧౯౩౩ { సంచిక ౭౮

కథియవాడ సంస్థానముల పారిశ్రామికాభివృద్ధి

"అట్టి (పరిశ్రమల సంబంధమైన) అభివృద్ధికి గల అవకాశమును పారిశ్రామికదృష్టితో సంగ్రహముగా వేరొక్కచోట చెప్పవలెను. ఆ రాష్ట్రమున (కథియవాడలో) జనులు ఎక్కువమంది గలరు. ఆ రాష్ట్రపరిపాలనమంతయు ఒక్క ప్రభుత్వముయొక్క వశమున లేదు (ఎందువల్లననగా, కథియవాడ అనేక స్వతంత్ర సంస్థానములతో ఏర్పడినది గనుక) ఆ కారణముచే బ్యాంకింగు సౌకర్యములు తక్కువగా యున్నను పెట్టుబడికి వలయు మూలధనము ప్రభుత్వములనుండియే లభించుచున్నది. వర్తకులుకూడ అత్యుత్సాహవంతులు. రాకపోకల సౌకర్యములును ఎగుమతి దిగుమతుల సౌకర్యములును వృద్ధిచెందవలసినంత వృద్ధి జెందియుండలేదను మాట వాస్తవమే యైనను అవి బాగున్నవని చెప్పవచ్చును. అయితే ఒక్క గొప్ప లోపము మాత్రము గలదు. అది ఏమనగా, ఉత్పత్తి చేయబడు పదార్థములను అమ్ముకొనుటకు అవకాశము లేకున్నది. కథియవాడలోనుండు ప్రతిసంస్థానము ఒకదాని వస్తువులను ఒకదాని రాజ్యములోనికి పోనీయకుండ ఆటంకము కలిగించుచున్నది. బ్రిటిషు ఇండియాలోకి ఎగుమతి చేయుదమన్న అవటను అటంకములే. ఇంక సముద్రముపై వ్యాపారముచేయుమాట తలపెట్టుదమన్న యిప్పట్లో జపనీయుల పోటీవల్లను ఇతరుల పోటీలవలనను అట్లుచేయుట సాధ్యమగునని తోచదు. అయినను కథియవాడలోని వివిధసంస్థానములలో పరస్పరమున్ను, అవల బ్రిటిషు యిండియాలోను కలిసి పనిచేయుభావము దృఢమగు పక్షమున ఆ రాష్ట్రముయొక్క సంపదకు చాల అవసరమగు అభివృద్ధి ఏల నిలకడగ యుండజాలకుండునో కారణము కనిపించుటలేదు."

—సి ఆర్ కేడెల్ సి యస్ ఐ, ఐ సి యస్

కథియవాడను గూర్చిన గత వ్యాసమునందు ప్రాచీన చరిత్ర సంక్షేపమున్ను [illegible] వివరములు తెలుపబడెను. ఇప్పుడు కథియవాడయొక్క పారిశ్రామికాభివృద్ధిని గూర్చి ముచ్చటించబడును. ఏ రాష్ట్రముయొక్కగాని పరిశ్రమాభివృద్ధికి తోడ్పడు పరికరములు [illegible] యున్నవి ప్రకృతిసిద్ధమైన [illegible] ఆ వనరులను ఉపయోగించి పనిచేయుటకు మనుష్యులు ఉత్పత్తి సౌకర్యములున్ను కూడ కథియవాడ రాష్ట్రమునకు చాల అనుకూలముగ నున్నవి.

పరిశ్రమలకు మూలాధారము ముడిపదార్థములగదా. అవి పంటలవలనగాని భూమిలో గనులవలనగాని సమకూరును. [illegible] (ముఖ్యములు మొదలైనవి) గాని ఉత్పత్తియగును. పంటలు తృప్తికరముగ పండుటకు ఒకముఖ్యావసరము సారవంతమైన భూమి. కథియవాడ రాష్ట్రము కలిమియందు ఒక అదృష్టమే. [illegible] మధ్యమందు మాధవ కొండలలో పుట్టి [illegible] ప్రవహించిన [illegible] సముద్రము లో కలియును. దానిపొడుగు ౧౨౦ మైళ్లు. అవతలిపక్కల మంచి సారవంతమైన భూమి గలదు. "స్టేటింజెన్సి జెర్" అడవిలో పుట్టి పాలిటానా సంస్థానముగుండా [illegible] ప్రవహించి [illegible] కలియును. ఆజీనది రాష్ట్రముయొక్క మధ్యభాగమునకు దగ్గఱ పుట్టి ఉత్తరముగా [illegible] ప్రవహించి కచ్ సింధు శాఖలో కలియును. ఈనదులేగాక మరికొన్ని చిన్ననదులుకూడ కథియవాడ రాష్ట్రమందలి భూములకు నీటి సౌకర్యములను చక్కగా అనుకూలింపజేసి వాటిని సారవంతము చేసియున్నవి.

ఇట్టి సారవంతమగు భూమిలో [illegible] నన్నిటిని ఆయుండియిచ్చి ప్రతిసంవత్సరము చాల ముఖ్యమైనది. రాష్ట్రమందంతను మేలురకపు ప్రత్తి పండుచున్నది. భూమియు [illegible] ఎంతతోడ్పడుచున్నదో కథియవాడ రాష్ట్రమందలి వ్యవసాయకులను మొత్తముమీద చూచిన తెలియగలదు. అందువలన వారికి ఎక్కువ [illegible] [illegible]


ఉత్పత్తితో [illegible] మూలముగా [illegible] వ్యవసాయకులు [illegible] నాకేకాక తమ ఆదాయమునుకూడ ఎక్కువ చేసికొనగలిగెడివారు. [illegible] పాలిటానా ధ్రంగ్రధ వధ్వాను సంస్థానములలోను ఇంతను యితర్థలములలోను తయారుచేయబడుచున్నవి. భావనగరు జామ్నగరు సంస్థానములలోను [illegible] అంతకంటె మంచి [illegible] తయారగుచున్నవి. అయితే యిప్పుడు [illegible] ఇండియాలోనే [illegible] చేయబడుచున్న మిల్లు [illegible] పరిశ్రమలు [illegible] వాటితో ప్రోత్సాహము కల్గినది. ఆ సంస్థానములు [illegible] వాటిలో ఒక సంస్థానము (వధ్వాను) [illegible] [illegible] ప్రతినిధిమండలి [illegible] చేసియున్నది. కథియవాడ విశేషముగా సంవత్సరము పొడుగునను దక్షిణ రాష్ట్రములలోకన్న ఎక్కువ [illegible] వ్యవసాయకులతో నిండియున్న [illegible] ప్రోత్సాహము చాల ముఖ్యమైనదే యైనను [illegible] యంత్రపరిశ్రమలపై [illegible] ప్రత్తిని [illegible] ప్రతిసంవత్సరము [illegible] ఇప్పటి [illegible] అంతేకాక భావనగరు వధ్వాను రాజకోటలలో పెద్దమిల్లులు [illegible] రేటును గలవు. ఇవియుండగా [illegible] ప్రత్తిలో ఎక్కువభాగము [illegible] యంత్రపరిశ్రమల వృద్ధికి ఈదశ ఎంత ప్రోత్సాహకరమగునో ఊహించుట సులభము. పైజెప్పిన స్థలములలోగాక ఇతరస్థలములలో [illegible] యంత్రములను పెట్టించు విషయమును ఇప్పటికి [illegible] లోచించుచున్నారు.

[illegible]

[illegible]

కర్మాగారపు వస్తువులను (Manufactured goods) [illegible]

[illegible]



విక్రేతనములు

క్యాబేజి కాలీఫ్లవరు మొదలగు నమ్మకమైన విత్తనములు అమ్మబడును. తొందరగా ఆర్డరులు పంపుడు. తోటలువేయు విషయమున సలహా ఉచితముగా యివ్వబడును.

ఎం. ఆర్. సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు.
మాజీ హార్టికల్చరల్ సర్వే ఆఫీసరు సర్కారు ఆలీ
ది పాయినీర్ హార్టికల్చరల్ యినిస్టిట్యూట్
౧౫, రెసిడెన్సి బజారు హైదరాబాదు

శ్రీకృష్ణాభవను హోటలు

ఆబిద్ బిల్డింగు హైదరాబాదు

[illegible] అన్నియు [illegible]

శ్రీ యస్ కృష్ణయ్య ప్రొప్రయిటర్

Sree Krishna Bhavan Hotel

స్వదేశీ స్వచ్ఛమైన ఖాదిగుడ్డల

కుతూహలుంపవు

మిగుల మంచి తరుగుదల, చౌకగాను

[illegible]

తయారు చేయు చోట్లు —

[illegible]

జిల్లా ఆదిలాబాదు

[illegible]

అతిశయోక్తిగాదు

—గాంధిమహాత్ముడు

గాంధిమహాత్ముడు గుజరాతీనుండి సంక్షేపించి స్వరూపముగ ఈక్రింది వ్యాసమును శనివారము సెప్టెంబరు 30 వ తేదీనాటి 'హరిజన' పత్రికలో ప్రచురించుచున్నారు.—

నాకు గుజరాతీయుడొకడు వ్రాసిన జాబున ఈక్రిందివిధముగ నున్నది:

"ఆగస్టు 26వ తేదీనాటి "హరిజనబంధు" పత్రికలో మీరు వ్రాసిన వ్యాసము నొకదానిని నేను చదివినాను. అందు మీరు, 'నేను భోజనములేక అర్ధమాసము కొన్ని నెలలు లేదని అడిగినను కొని హరిజనసేవకై ఒక్కనిమిషమైనను ఉండలేను' అని చెప్పినారు; మీరు వ్రాయువాటిలో అనేకములలో నాకు అతిశయోక్తి కనబడుచున్నది. ఇటువంటి వచనములవలన జనులకు అనేక పర్యాయములు ఏమియు అర్థమగుటలేదు. మీజీవితములో ప్రధానమైనది హరిజనసేవకే సరిపోవునో ఇతరకర్తవ్యములు మీకు కొలదిమాత్రమా—ఏది? మీరు మీకాలమునందు ఇద్దరు ప్రభువులను సేవచేయలేరు. మీ జీవితమునకు అవిభాజ్యమైన పూర్ణసత్యమనియు, మీరుచేయు విధికర్మలు అప్రధానములని మీ స్వభావము లనియు నాకు తెలియును. అయితే జనసామాన్యమునకు ఇది అర్థముకాదు. ముందు చెప్పిన వాక్యమునుబట్టి నాకు మీరు తక్కువ భోజనమునకు హరిజనసేవలో వినియోగించెదరని తీర్మానించక తప్పదు. అయితే అది సరియైనభావము కాదు. ఎందువల్లననగా సమయమునుబట్టి మీరు ఇతరకర్తవ్యములనుగూడ చేయుదురను మాట నిస్సందేహము. ఈవిధముగా మీవ్రాతలలో జనుల మనస్సులలో విభ్రాంతి కలిగియుండెను. కొంతవరకు మీరు చెప్పు మాటలలోను వ్రాయుదానిలోను ఎక్కువ తక్కువలు లేకుండ జేయుడని మనవిచేయుచున్నాను. చాలవరకు తగ్గగలవు. నేను మీయెడల గౌరవభావముతోనే ఇట్లు వ్రాయుచున్నాను. నేను మీకంటె అల్పుడనను గర్వముతో ఇట్లు వ్రాసియున్నట్లు మీరు గోచరించుచున్నయెడల నన్ను క్షమించవలసినది."

ఈజాబు వ్రాసినవారు అతిశయోక్తులచేతనే సంభ్రాంతిచెందినట్లో లేక యితరులు సంభ్రాంతి నిమిత్తమే చెప్పుచున్నారో స్పష్టముగాలేదు. నావ్రాతలవలన అనేకులు సంభ్రాంతి జెందియున్నమాట నిజమగుచో నామనస్సునకు కష్టమే. కారణమేమన, నేను ఎక్కువ తక్కువల విషయమున అతిజాగ్రత్త కలవాడనని నానమ్మకము. నేను సత్యమును అభిమానించువాడనుకాబట్టి అతిశయోక్తులనన్నిటిని త్యజింపవలసి యున్నది. హరిజనసేవనుగూర్చి నేను వ్రాసినదంతయు ప్రత్యక్షసత్యము నిజమని నేను నమ్ముచున్నాను. ఒకదానితో నొకటి సంబంధముగల బహువిషయములను ఏకకాలమందే గమనింపగలను. ఉదాహరణార్థము. నేను హరిజనసేవనుగూర్చి చెప్పినమాటను దరిద్రనారాయణసేవనుగూర్చి చెప్పినను యథార్థముగనే యుండగలదు. ఎందువల్లననగా దరిద్రనారాయణసేవకును హరిజనసేవకును పరస్పరవిరోధమేమియులేదు మానవుల జీవితము యంత్రమువంటిదిగాదు. మనలో ఎవరికైనను ప్రాణమంత విలువైన వస్తువులు ఉన్నవి. అవిలేనిచో ఏవనము వ్యర్థమని చెప్పవచ్చును. అట్లు చెప్పినప్పుడు ఆమాట ఎంతసత్యమైనదియు అప్పుడు అది చెప్పిన వానికెంత యథార్థమో దానినిబట్టి యుండును. కొందరి విషయములో వారు తమ ప్రాణముతో సమానముగా ప్రేమించుచున్నామని చెప్పవచ్చును. ఎవరు బాలు వంధ్యగించినప్పుడు వారి ప్రాణమునకు అపాయము కలుగకపోయినను కొందరికి అట్టిఎడబాటు చావుతో సమానమే యగును.

అయినను పైచెప్పినవంటి అభిమానము ఉన్నదన్నప్పుడు అభిమానింపబడు వస్తువునకు సంబంధించిన పనిని నిమిషనిమిషమునకు చేయుచుండవలెనని అర్థము చేయుటతప్పు. సమయమునుబట్టి అవసరమయినప్పుడు అట్టికర్మను చేయవలెనను మాటసత్యమే. మనము నేలలో పాతిపెట్టిన విత్తనము పెంపునే అంకురము వేయదు. అయితే, మనము దానిని మొలకగాగాని చెట్టుగాగాని చూడగల్గుటకు అనేకదినములు లేక అనేకమాసములు పట్టునప్పటికిని, అది దానినిచో ప్రతినిమిషము వృద్ధిజెందుచునే యుండును. బాహ్యప్రపంచమందు మనము చూచువృద్ధి అంతరముల గుణమును ప్రపంచమందును అన్నప్రపంచమందును గూడ జూడనవచ్చు నను కొంటకు ఆధారమున్నది.

హరిజనసేవనుగూర్చి నేనుచెప్పిన దాని యొక్క నిజమంతయు నేను మరొకసారి తొర్వాత నే గోచరమగును. అనేకవిషయముయొక్క పూర్ణస్వరూపము సర్వజ్ఞుడగు భగవంతునికి మాత్రమే తెలియును. పలువురు ఆయా విషయమున ఉద్దేశ్యములను ఎరుగగలవాడను కాబట్టి నేను నాకు వ్రాసిన జాబు వ్రాసియున్న వారికి నాయభిప్రాయము ఆపాటి అభిప్రాయములు గలవారికి తృప్తి పరచుటకు హరిజనసేవ నాజీవితమునకు ఊపిరియనియు, కాబట్టి నేను దానినివదలి నిమిషకాలమైనను ఉండజాలనని చెప్పవలెను. నా చెప్పినమాటలలో అతిశయోక్తి ఏమియులేదని మరియొకసారి చెప్పటకన్న నేనేమియు చేయజాలను.

కంటిబాధ చెప్పుదెట్లు?

కన్నుసీరుకమ్ముట మంటపుట, దురదలు, చిట్లించుట, తిరుగుట, మెల్ల, మసక, తలనొప్పి, నరములులాగుట, మండపుమాపు, అలసట, చిన్నగొంతుతనము, హిస్టరియా, మూర్ఛ, నరముల దౌర్బల్యము, అతిరేకములు ప్రాకుట, మనకబారుట, చదువునపుడు కునికిపాట్లు, ఎక్కువకాలము చదువనిచ్చలేకుండుట, బడినుండి పారిపోవుట, తలవంచుకొనుట, చదువునపుడు వెనుకకుజవేయుట, పుస్తకముల మామూలు ప్రకారముంచుకొనకుండుట (అట్టిగా వంపుగాగాని బహుదగ్గఱగా గాని లేదా బహుదూరముగా గాని నుంచుకొనుట).

ఈపై లక్షణముల నశ్రద్ధజేయుచో రోగికి నీరసస్థితియు నరములదుర్బలత్వము, పనిచేయజాలమియు, మిక్కిలి బాధయు, వెనుకబడియుండుటయు, రెప్పలల్లార్చుటయు, అలసటబడిన చూపును, కనురెప్ప వెంట్రుకలు పూర్తిగా రాలిపోవుటయు, కంటిచుట్టును నల్లని చారలును, నీరుక్రమ్ముట్లని నేత్రముల చుట్టును ముడతలును, మందమైన కనురెప్పలును సంప్రాప్తమగును.

ఈపై లక్షణములు నేత్రవైద్యుని సందేశమును (అనగా నేత్రవైద్యుల సహాయమును బొందుము) దెలుపును. పాఠశాలకు బోవు బాలికలు తమ యుపాయమును గుర్తింపజాలని పసితనమున నుండుటచే నింగ్లాండు, అమెరికా దేశములయందు విద్యాచట్టము నేత్రవైద్య ప్రవీణులను, దంతవైద్యులను, నుపాధ్యాయులను, మనోన్నతిక భౌతికారోగ్యముల కొంతవఱకు కృషిచేయు నీపై లక్షణముల నివారణచేయ నియమించుచున్నది.

దృష్టి సరిగా నానక (నల్లబల్లపైనుండు దానిని చదువజాలక) చదువునందు వెనుకబడియుండు పలువురు బాలురు పాఠశాలయందు బండలని పిలువబడుచున్నారు. కాని తోటిబాలురలో వెనుకబడియుండుటకు వారినేత్రములు సరిగా నుపయోగింపబడ లేకుండుటయే కారణము.

పరిశీలనగల యుపాధ్యాయులకు, కొంతమంది బాలురు తలనొప్పిచే బాధ పడుటయు, కునికిపాట్లు, నేత్రములయందలి నరముల బలము తగ్గిపోవుటచే గిలుగు యలసట, తత్కారణమున సాయంత్రము రెండుగంటలగు సరికి వచ్చునావలింతలు, మామూలుగా గోచరించు సంగతులే. ఇట్టి సందర్భముల న్నన్నిచే మానసికముగ పనిచేయించుట నేరసూపమగు యుపాయము. ఏలయన నేత్రములు పైనచెప్పిన పరసంబంధముగు మిక్కిలికు కారణమై యందువ చికిత్సకు కష్టతరమై యుండును.

పై చెప్పిన లక్షణముల గుర్తించియు నేత్రవిషయమగు సంగతులను చూచే నుచితముగా సహాయము చేయజనును. అవి యుపాధ్యాయునచే నేత్రరోగముల నెఱుగువారిని గుర్తింపజేయును. కంటికి శ్రమయెక్కువ లేకుండుటకై వారిని నూతులలో నల్లబల్లకు దగ్గఱగా కూర్చుండ బెట్టవలయును.

బాలురకై, బిడ్డలగునప్పుడు నలుసు వెగరబడకుండునట్టి 'స్క్రిన్ టీనియల్ లెన్సెస్' సప్లయి చేయబడుచున్నవి. గావున సులోచనముల ధరించి ఆటలాడు బాలురకు ప్రమాదవశమున బిడ్డలయినను నివి సురక్షితములు.

హారి అండు కో

సులోచనముల వర్తకులు, నేత్రవైద్య ప్రవీణులు (లండన్)

124, జేమ్సువీధి సికింద్రాబాదు.

పల్లెటూరి ప్రజల నివేదనము

దేమి జాగీరులో సగము పంట

జాగిర్దారు గారికి రైతు మొర విఫలమగుట

(స్వీయ విలేఖరి)

ఈ గ్రామము ...మా డ్డి తాలూకాలో ...దేజన ... ౧౫౦ ...

పాఠశాలలు

రెండు ఖాల్సా శాలలు గలవు ఆ... విద్య నేర్పు చున్నవి. వీటికి జాగీరుదారు సా॥ గారి సహాయము లేదు ... ఒక టప్పాఖానా గలదు.

వర్తకుల స్థితి

కొద్దిగా వెట్టిబాధయున్నదట. గింజల ధరలు లేనందున వర్తకము సాగక అధికముగ చాలా కష్టపడుచున్నారు.

రైతుల స్థితి

రెండు మూడు సం॥ రములనుండి గింజలధరలు లేనందున, పండిన పంటలకన్న ఆమ్మితిండికి గూడ గింజలు లేక, నానా అవస్థలు పడుచున్నవారల నాశ్రయించుచు అప్పులు చేసి యొటులనో కాసంత గంజ త్రాగుచు జీవములనిల బెట్టుకొనుచుండిరి. „ఉన్నకష్టముండగా యుపరి యింకొక టన్నటుల” ఈ సం॥ రము సగము పంటలైన పండు ఆశ కనుపడుట లేదు, ఆటువంటి ముందువంట పక్షిన నష్టము సంభవించినది ఇందువలన ముందు విసుగుటలు తొలగించవలయునో! పిల్లల నెట్లు పోషింపవలయునో! మార్గము గనుపించక మొఖబాధితులైయున్నారు, ఎన్నియోమారులు జనాలు జాగీరుదారు సా॥ గారితో తమస్థితిని విన్నవించుకొను శిస్తును తగ్గించ గలందులకు వేడుకొనిరట. అంతవారు „జాగీరుదారు సా॥ గారలందరు తగ్గించిన నేను తగ్గించుటకు వీలులేదన్నారు.”

ఆరోగ్యము

మనుష్యులకుగాని పశువులకుగాని యెట్టిదయిన జాడ్యములులేవు. ముందు రాబోవు నేమౌనోయని భీతిజనించుచున్నది. దొలయిన గ్రామపారి శుద్ధ్యతయందు ప్రజలకుగాని, గ్రామాధికారులకుగాని శ్రద్ధయేలేదు.

పురాణకాలక్షేపము

౧౬-౧౦-౨౫ తేదీన శ్రీయుత మగ్దుమ్ ప్రగడ వెంకటేశ్వరరావు కేంద్ర సంఘ ప్రచారకులు రైతులు వర్తకులు సమావేశముకాగా, స్వరచితమగు „సుప్రబోధ గీతావళిని” చదివి, వినిపించి ప్రభుభక్తి, విద్య విజ్ఞానము, వ్యవసాయమును గురించి చెప్పినారు.

బలోతాదారులస్థితి

వీరికష్టములు యథాప్రకారముగానే యున్నవి. యెవరైన ధర్మాత్ములు; నూటముప్పై మోయించుకొని పయనలు ఇచ్చుపెట్టినవారు నూటికివక్కరైనను లేరట.

హరికథా విజయదశమ్యుత్సవములు

(స్వకీయ విలేఖరి)

నల్లగొండ: ౨౩-౧౦-౨౫ ఫ:—

హరికథా కాలక్షేపము

ఆశ్వీజ శు ౯ బుధవారము రాత్రి ౯ గంటలకు శ్రీ ఆంధ్ర జాతీయభజనసమాజమునందు శ్రీయుత పులిజాల వెంకటరంగారావు హైకోర్టు వకీలుగారు, పాండవ ఉద్యోగము హరికథా రూపముగా సాంఘిక విషయములతోను, రాజప్రజల అనురాగములు, ధర్మసాధనము మొదలగు విషయములలో అనేక ఉపమానములతోను రాత్రి ౧౨ గంటలవరకు చెప్పిరి. శ్రీ. వి. గోపాల్ రెడ్డి వకీలుగారు ప్రజలపక్షమునుండి శ్రీరావు గారికి ధన్యవాదము లర్పించుచు వారి ఉన్నత గౌరవమును, గ్రంథాలయము, భజనమందిరము ప్రోత్సాహమునకై తన ఆమూల్యకాలమును హరికథా రూపముగా వినియోగించు చున్నందుకు కృతజ్ఞత చెప్పిరి. ప్రజలు ... ప్రతివివారము విన్నయుగలరని తెలిపిరి. హార్మోనియము గాత్రమును ... చార్యులుగారును, ... అయ్యగారును. ఉచితముగా వచ్చుచున్నందులకు వారికి ధన్యవాదము లర్పించినారు.

విజయదశమి ఉత్సవము

ఆశ్వీజ శు ౧౦ లు గురువారము సాయంత్రము ౫ గంటలకు వైదిక పాఠశాల భవనమునుండి కార్యనిర్వాహకులచే బ్యాండు వాయిద్యము యుక్తముగా ఉత్సవమును జరుపబడెను మ రా శ్రీ పులిజాల వెంకటరంగారావు అధ్యక్షత్వమున ఓమ్ (జండా) తాకమును యెగురవేయుచు దేవాలయము ముందర అరగంట జరిగి జనము అనేకముగా కూడిన పిదప అది జయ యాత్రను తో శిక్కు సుసద్వారము ద్ద శిక్కుల ... తాకమును తో కలిసి ... దేవాలయమువద్ద శమీ వృక్షపూజ చేయుటగురించి ఉపన్యాసము జరిగెను ... యుండిరి తిరిగి ఊరేగింపుతో ... వైదిక పాఠశాలయందు ... సర్వ జనులు ... గృహోన్ముఖులైరి.

శ్రీ భద్రేశ్వర పురాణ మహోత్సవము

(ఒక విలేఖరి) తాండూరు.

తాండూరు భద్రేశ్వర దేవాలయమున, శ్రీ కాశీయాత్ర మఠము మహంతు స్వాములవారి సముఖమున శ్రీముఖ సం॥ శ్రావణ శు॥ ౬ సోమవారము వరకు శ్రీభద్రేశ్వర పురాణ ప్రవచనము జరిగి యేకాదశి దినమునకు ముందు ఆదివారం పురాణ సమాప్తి. మరియు మహేశ్వరారాధన చాల విజృంభణముగా జరిగెను. సుమారు (౨౦౦౦) భక్త మాహేశ్వరులు కూడియుండిరి: ఆశ్వీజ శు॥ ౬ నాడు మరియు గొప్పగొప్ప స్వాములయొక్క ఊరేగింపు అనగా పాదమిడి దీయబడెను. అందు ప్రాచీనపద్ధతి ప్రకారము ఛత్ర చామర దండాగ్ర సన్నములు. గండకత్తెర దర్పణము. నారసింహ్వా ముఖము, శృంగముఖములు, ఘంటాజాగులు, కాలు అందెలు, అస్త్రశస్త్రములు, ప్రకారాలము మరియు ఖడ్గము మొదలగు బిరుదాంకితములచేతను. అలంకృతుడైన పురంతునిచే, మరియు ధ్వజచామరాదులచేతను, శివభజన సమ్మేళనములచేతను, భేరీమృదంగాది వాద్యములచేతను, ఉండి కోలాహలంబుగా గ్రామ ముఖ్యవీధుల యందు ప్రవేశమైన తదనంతరం సభ సమావేశమై వేదమూర్తులగు శ్రీ బసవలింగ శాస్త్రి (సోలాపుర) గారిచే, మరియు ఇతర ప్రముఖులచేతను వీరశైవ వైదిక పాఠశాల అవశ్యకతగురించి ఉపన్యసింపబడి ఇదివరకుపూర్వము శ్రీముఖ శ్రావణ శు॥ సోమవారంనాడు స్థాపించియున్న తాండూరు వీరశైవ వైదిక పాఠశాల వృద్ధికొరకు జనులందరికి ప్రోత్సాహము చేయబడెను. వీరి అంతరము క్రియామూర్తులు పండితశిఖ రామయ్యాలకు సన్మానము ... కారము మరియు ఇతర మాహేశ్వరులకు యోగ్యతానుసారము భూరి మహాదక్షిణలు యొసంగిన తదుపరి సభ విసర్జింపబడెను.

దేవాలయ మసీదుల గూర్చిన వివాదములు

వెంకటేశ్వరాలయమున కాటంకము

“వూ...”:—

ఇక్కడి మార్వాడీలు „వెంకటేశ్వరస్వామి” ఆలయము యొక టికట్టుకొనుటకై స్థలముకొని ౧౦ ఏండ్లనుండి దరఖాస్తు యిచ్చుకొనిరి. ఇటీవల ఆదరఖాస్తునకు జవాబు వచ్చినది: ఏమని? „దేవాలయము మసీదుకు ౩౩౮ అడుగులలోపల కట్టబడును కనుక సెలవిచ్చుటకు వీలులేదు. ఇంకొకచోట చూచుకొండి” అని. స్థలముకొనుటలో వందలకొలది రూపాయలు ఖర్చైనవి.” „వదీనాం సాగరో గతి” పద్ధతిలో నేషనువద్ద హనుమంతుని దేవాలయమునకు ౫౦ అడుగులకు లోపలనే మసీదు కట్టుకొనుటకు సెలవైనది! „భరీ” గ్రామములో దేవాలయమునకు ౪౦ అడుగుల దూరము లోపలనే మసీదు కట్టుటకు అనుజ్ఞ దొరకవచ్చును! పూర్ణాలో దేవాలయముకు దగ్గరగా „ఈద్గా” కట్టుటకు సెలవులభించుటకు వీలుకలదు. మాలోన్ను” గ్రామములో దేవాలయమునకు ౬౦ అడుగుల దూరములోపలనే మసీదు నిర్మాణము అంగీకరింపబడినప్పుడు దయామయులగు ప్రభుత్వమువారు వివిధమతస్థుల హక్కులను సమముగా చూచుచు వారికి పక్షపాతముతో లేమ కనుక వారి న్యాయము లోచించుట బాగుండును.

గణపతి ఉత్సవము

బాగుగా జరిగినది ఎట్టి విఘ్నములును కలుగలేదు

మాజల్గాము ౧౫-౧౦-౨౫

ఈ రెండు స్థలములలోను గణపతి ఉత్సవములు ఎప్పటివలె వైభవముగ జరిగినవి

ఘురుపట్టి బకాయ వసూలులో రైతులకు పీడ

వర్తకులు రసీదులతో తప్పించుకొనుట

(ఒక విలేఖరి)

సదాశివపేట; ౨౨ ఆబాన్ ౧౩౪౬

౧౩౨౧ వ ఫసలినుంచి సదాశివపేటలో ఘురుపట్టి వసూలు చేయబడుచున్నది. ఈసంవత్సరము ౧౩౩౯ వ ఫసలీ నుంచి ౧౩౪౨ వ ఫసలీవరకు దారోగ మొదలగువారు గరు పట్టిని వసూలుచేసిరి. కాని వారు సర్కారి అనగా లోకలు ఫండు దస్త్రమునకు కొన్ని వెయ్యిల రూపాయిలను బకాయ చూపించి ఆసాములు యివ్వలేదని తెలిపిరట, ఇప్పుడు తహశీలునుంచి యెవరెవరివద్ద బకాయవున్నట్లులోకలుఫండు దస్త్రములలోకలదో వారిలిస్టును తయ్యారుచేసి రకము వసూలుచేయుటకై సేగేదారును చప్రాసీలును పురప్రవేశ మయినారు. సాహుకారు మొదలగువారు తమతమ వస్త్రములను చూపించియు, రసీదులను చూపించియు, మేము చుక్తరకము యిచ్చివేసితిమని రుజువుచేసిరి. ఆకాలమున వసూలుచేసిన వారట్టిరకమును కాజేసిరని తహశీలువారు గ్రహించిరి. కాని బీద రైతులకుబాధతప్పలేదు.రసీదులను చూపింపుమనుచున్నారు.రసీదులుచూపించనివారిని సొమ్ము చెల్లించుమనిబలవంత పెట్టుచున్నారు వారికిగడువైననియ్యక తల్లేముంతలకు జప్తి చేయుచున్నారు

మేము మొత్తము రకమును వెంటవెంటనే యిచ్చివేసితిమి కాని మాకు రసీదులు యివ్వలేదని కొందరును కొంతమందికి రసీదులనుపై వ్రాసియిచ్చిరి కాని యిరువది సంవత్సరముల నుండి వాటిని మేము మాపూరిగుడిసెలలో కాపాడియుంచజాలమైతిమనియు బీదరైతులు మొరపెట్టికొనినను వినరైరి.

ఈయిరువది సంవత్సరములనుండి యెన్నియో మార్లు ఇగలిగినవి ఆ నేకుల గృహములు పాడైనవి. రైతులు గృహములనువదలి కూలినాలి చేసుకొ బ్రతుకుటకై యితర గ్రామములకు వెళ్లిపోయినారు కాని ఆట్టి గృహములయందు బకాయ తెచ్చి వారిబంధువులవద్దను మిత్రులవద్దను యింటి ప్రక్కవారిద్దను బలవంతముగా వసూలు చేయుచున్నారు.

దయామయులగు తహశీలుదారుగారు జప్తాజ్ఞ ననుసరించి తను పశ్చాత్తాపమును వెలిబుచ్చిరి.

మాతివర్యా! నిమాట యధార్థమే!

యాదగిరి దేవాలయపు బూటకములు

రావుగారు తకతై ధింధింకిటంతో కాలయాపనము

సీటుకై భక్తుల పోట్లాట రావుగారింట చీట్లాట

యాదగిరిలో దేవుడెవడు?

౧ యాదగిరి (వేదగిరి) భువనగిరి కెనిమిది మైళ్లను రాయగిరి వంగపల్లి స్టేషనులకు మూడు మైళ్ల దూరమునను గల సుప్రసిద్ధ క్షేత్రము ఇది సుమారు ౩౦౦ అడుగుల యెత్తైన యొక నిలువు చట్టుపైగలదు దీనికి భక్తులిచ్చు కానుకల వలన నేమి యినాముల వలననేమి సాలున కిమ్ముడు వేల యాదాయ మని వాడుక (శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయ మొకమూల సొరియలోగలదు దేవాలయమునకు గోపుర ప్రాకారాదు లెవ్వియును దాని ప్రశస్తికి దగినవి మంటపము గాని రావు స్వామి కలంకారములుగాని విలువ సొమ్ములుగాని యెన్నటులు వినము ఎవరమయిన దుట్టుపై దేవాలయమును మించిన యౌన్నత్యమును శుచిత్వమును జక్కదనమును గలిగి యొక భవనముగలదు. దూరమునుండి చూచువారుగాని క్రొత్తగా వచ్చువారు గాని యదియే దేవాలయమని భ్రమకు లోనగుదురు ఇదియే హనుమంతరావుగారు కట్టించుకొనిన విహారగృహము

౨ ఈ భవనము గట్టించిన పిమ్మట తనకు నీటివసతి లేక క్రింది బావినుండి పంపుగొట్టములు వేసి చేసి రావుగారి విహారగృహమున మూడవ అంతస్తుపై వివిధ స్థలములవారును నల్లాలుగలవు రావుగారింటి నల్లాలలో దినమంతయు నీరు వదలబడును ఇతర స్థలములలో నుదయమున రెండు గంటలు సాయంత్రము రెండు గంటలు వదలబడును ఆ స్వల్ప సమయములోననే యచట యుండువారందరును తమకు వలసిన పానస్నాన జలమును సేకరించుకొనవలయును అందువలన దినము నచట ద్రోపుల్లు జగడములు గొట్టుకొనుటయు జరుగుచుండుట వాడుకయైనది ఇచ్చట నీళ్లు సారవంతముగా లభింపవు అట్టివారు క్రిందికి దిగి బావినుండి ముంచిన దచ్చి తోడవలయును లేదా గుట్టపైగల ముతక నీటిలోని నీరు ద్రావవలయును అంతి యెత్తుగల గుట్టనెక్కి మరల దిగుటలో దైకెక్కవలయుననిన ముఖ్యముగా మా సోదరీమణుల కెంతటి శ్రమయగునో యూహింపదగను అచ్చటి గుండముల లోని దిగువదో బట్టలుతుకుటను అపరిశుభ్రమయిన నీరు విసర్జకులకును బలవత్పుటచే మలినజల మహ్యమయిన కల్మషములు కోనమట్టి మధ్యాహ్న ప్రవేశ దాహమయి నాలుక లోనికీడ్చుకొని పోవుచున్నను రావుగారింట నీటిమోక్కు తెచ్చుకొన వీలు కలుగదు ధనము భక్తులిచ్చినది సౌకర్యము రావుగారింటికే

౩ యాదగిరి గుట్టపై నిరంతరమును సరాసరి నూట యేబది మందికంటె హెచ్చుభక్తులు నవసించుచుందురు క్షేత్రవాసులు పాత్రముండురు క్రొత్తవారు వచ్చుచుందురు అచట ధనికులయిన భక్తులు సత్రములు గట్టించి స్వామిని సేవింపవచ్చువారి సౌకర్యము నిమిత్తము మర్పించిరి స్వామిసొమ్ము వెచ్చించి రావుగారొక్కడుగా విహారమును కట్టించి యుండలేదు కాని యుంత్లోకమ్ములకిని బీద సాదలనుండి హెచ్చు మధ్యరమయిన కిరాయిలు వసూలు చేయుదురు ఎవరిచ్చు ధర్మమిచ్చినను రావుగారి దర్శనమవుతుతు

౪ దేవాలయమున బూజారులు వైష్ణవులనబడువారు వీరల ప్రవర్తన యేమాత్రమును ఎరియయినదిగా నుండదు ఇక వీరలలో నెక్కుడు మద్యపాన మభ్యాసము నాయుంతనముగ రికి క్రిందగల తెలగనములో సర్పకులలో హెచ్చుడు గన్పించుతును ఇట్టివారు బూజారులు వారిని రావుగారు మెత్తురు

౫ ఇక ధర్మకర్తృత్వము గూర్చి విచారించిన యీరావుగారికి పదవికి నేమియు సంబంధము లేదని తెలియగలదు ఈదేవాలయము ధర్మకర్త సీతారామయ్యయను నొకశ్రోత్రియ బ్రాహ్మణుడు అయినచాల యమాయకుడు నలోకకుడు నయి నందున బీదకాయలవారిని వ్యవహారము నడుపుటకై యేర్పాటుచేసుకొనినారు కానిపేము యాదగిరి గట్టున తిడే దేవుడేయుగముల ప్రవర్తించుచున్నటు లెల్లరు నెఱుగుదురు రావుగారు చాలగర్వముతో సత్సావ సమయముల బండితులకు గొంతవిరిచిగా పెచ్చిచ్చి గారి హాగస్తలకు బ్రాతులెరి ఇప్పటి పీఠాధిపతులును బండితులును ధర్మమును గాపాడుదురేమో ప్రభావము గా గలవారుగాదనియు వారెట్లున్నవాటి మనకేం మనచేతిలోబడే నాలుగురాళ్లు మనకు వచ్చేచాలు? వనుకొను వారనియు తెలిసిన విషయమగుటచే రావుగారు నికిటుచబాలి నికొని విరిగోయ మూనినైచినారు

సామాన్యులకు వీరకుపముటగాని వారిసౌకర్యములగూర్చి విచారించుటయు పట్టిమాట అటుచే బోయినవారు ధనులో ఎరాధీనతులో స్వప్రసిద్ధులయిన పండితులో యైయుండినచో వారి దృష్టియువారిపై ప్రసరించును కాదు చాలవరకు జీతాలయందు బగలంతయు గడుపుదురు రాతి చాలవరకు గానాబజానాలో మున్నగునైయుండును రావుగారితో చాటుగుట్టపై నిరువురు వేశ్యలున్నారు ఈభోగమువారు గుట్టకైనానే యుంటదు ధర్మసత్రములనో లేక స్వామిసొమ్ముమండి కట్టించినయిండ్లనో (వీరరము తెలియదు) యుండుచున్నారు రావుగారు వీరిరువురికి వెంటనిమకోనిం ఎదే దేవునిపూజాదులు నివేదనలుగాని యూరేగింపు ని జరుగిన రావుగారిటువంటి ద్వ్యమును చరిత్ర మొనరించుచున్నారు అచటికొన్నులయిన భక్తజనము పవిత్రభావములతో భక్తివచ్చినను తెలంపున స్వామిదర్శనము సఖిలమ చవనుకో యుండుటయుదర్పణ మతే యట్టియు సవిత్రతయే ఇందును రాను దేవలయము ప్రవేశింప సుంకము హారతిసుంకము కొబ్బరికాయసుంకము ప్రదక్షిణల సుంకము ప్రసాదాచారము డిన సుంకము మరియు నింకెన్నియో సుంకములు పేదవారి పర్సువకను వీరివింపరాలకు అందువలన స్వామిదర్శనేచ్ఛ వ్యర్థముగ వలసెదరేయి భక్తిప్రాశస్త్యముగ దేవునకిచ్చు కానుకలు ప్రత్యేకము భగవంతుడు పతితపావనుడును భక్తవత్సలుడును దీనజనావనుడని యందురు కాని యిచటమట్టుకు దైవ లక్ష్మీనృసింహస్వామి లడోలేక సింహస్వామి కలదో సింహస్వామియనియే తలంచెదను అటులగుట నాతనినొక గుహలోబడవైచి యడుగడుగున దైకముగొని వినోదము బదర్శింపబడుచున్నది

భక్తజనము లౌకిక వ్యవహారముల నెవండ్రవారును వారియందత్వమురావుగారి స్వాతంత్ర్యచర్యలకును మానముల కును దావాంగిరది కావున విజ్ఞులయిన వారెల్లర విషయము నెరింగి రావుగారి యుచ్ఛృంఖల చర్యలనాపవలసి యున్నది

ఒక యాత్రికుడు

మత విషయమున కష్టములు

వర్ధని —

గోరీ ఆవరణకు అనుమతి, దేవాలయమునకు లేదు

కొన్ని దినాలక్రింద వరంగల్లుజిల్లా పాలకుర్తిలో ఒకగోరికి ఆవరణమును చుట్టూ అవరణపు గోడయు నిర్మించ కట్టబడ్డది ఇది సంతోషమైన విషయము కాని హిందువు అయినవాడు తన దేవాలయముచుట్టు ప్రాకారముగాని అరుగుగాని బాగు చేసుకొన్న యెడల అతనిపైన మొకద్దమా జరుగును ఇదెట్టి న్యాయము? పూర్వం యుదోర్ జిల్లాలో హనుమంతుని దేవాలయపు చుట్టుగోడను బాగుచేసిన దోషమునకు మొకద్దమా చేయబడినది ఈరెండు పరస్పరవిరుద్ధ విషయములు ఒక జిల్లాలో జరిగినవే మా తాలూకావారు న్యాయబుద్ధి గలవారు కనుక ఇట్టి లోపములు తొలగించుట యుక్తము

ఊరేగింపు దరఖాస్తుకు పావలాస్టాంపు

మత విషయములైన ఊరేగింపులకు సెలవుకోరుచు యిచ్చు దరఖాస్తులు ఇతరశాఖ (నమూరు మజహబ్)కు సంబంధించినవి కనుక వాటిమీద యెందుకు అణాలకు స్టాంపు పెట్టవలసిన పనిలేదుకదా అట్లుండియు ఇట్టిదరఖాస్తులు ఒకదానిపైన ఒకటు పెట్టలేదని పావలాయిటు పనులు చేయుచున్నారు బస్మతునగరము తహాసీలుదారు జబ్రుహుకుము జారీ చేసినారు ఇందలి న్యాయమును సర్కారువారు విచారించవలసి యున్నది

కాలదోషము

మత సంబంధమైన ఊరేగింపుల విషయములో దరఖాస్తు ౧౫ దినములకు ముందుగా యివ్వవలసినదని హుకుము నియమములలో వ్రాసినమాట నిజమే ఒక దరఖాస్తు ఇట్టి విషయములో ౩ దినము ఆలస్యముగా దాఖలు అయినందున దరఖాస్తు దాఖలు కొట్టివేయబడి అయినది మత విషయములో కాలదోషము అదాలతు వ్యవహారములకంటె ఎక్కువ కఠినముగా చూచబడుచున్నది ఇదన్యాయముకాదా?

"నిజాము విజయ" పత్రికనుండి

క్రమవిరుద్ధ కృత్యములు

రైతులకు వైశ్యులకు బాధ

(ఓ విలేఖరి) చెప్పాల

మా గ్రామము ఎలేమెదక తా॥ సిద్దిపేటలో ను॥ బక్కిరు చెప్పాల అను నామముతో పిలువబడుచున్న సర్వజనుల లో అన ఎక్కువగా పంచముల తో వెళ్లిపోతుకొనుచున్నారు అది ఎట్లనగా ఏ దినమును ఆ సమయములలో స్పర్థా పలితులకొనుచున్నారు వైశ్యులకు సహాయము యిచ్చి బాకీ లు సొలును పెద్దిపెట్టి చుట్టు ఎవ్వరను సులవలన వైశ్యజనులకు అప్పుయిచ్చి యున్నవారును చాలా ముగా బాధింపబడుచు జనులను చాలకష్టము కలుగుచున్నది ఇకనైనపట్వారీలు ఆనగా గ్రామాధికారులు ఈ దరఖాస్తును ఎన్నివిధములనైన గాని గ్రామ పెద్దయొండ్ల బాధలను తగ్గించి (తా॥తె) గొట్టుకొనుట తీసుకుంటున్నారు

హరిజ స్త్రీ ఆత్మహత్య

బొల్లారంలో ఒక హరిజన స్త్రీ (పేరులో) బాధను అనుసెల నుండి అనుభవించుచు వివాహిత గత రాత్రి ల్లి కాపురం పెట్టించుకు పోవు నాడు చార్ బావిలో దూకి చచ్చెను అమె శ్రీ ౧౧ గంటలనుండి కనబడకపోగా భర్త వెదకి మనుష్యు డుపయును అమె శవమును బావిలో అనుమానముతో వెదకి తీయించెను

అపూర్వ సమయము స్త్రీలకు మాత్రమే

కుట్టుపని తరగతి

త్వరలో పేరును రిజిష్టరు చేయించుకొనుడు ఉపాధ్యాయురాలుకూడ స్త్రీలే

మధ్యతరగతి కుటుంబములలో ఉన్నట్టి యీ కాలములో హైదరాబాదులో ఫ్రెంచి దరామిదిపాత్ర హిందూ స్త్రీలకొరకు కుట్టుపని తరగతి ప్రారంభింపబడి ది నాగరిక పద్ధతులలో స్త్రీపురుషుల ఆధునిక మనసుల వస్తువులను కుట్టుట నేర్చుకొనవలెను సమయము తెలుసుకొనుడు ఎక్కువ ఎవరు ఎటుల ప్రయత్నించి నేర్పబడును కిందవారి సూచనలు తెలుసుకొనుడు సూచన — స్త్రీ పురుషుల వస్తువుల తయారుచేయుటకు సకాలమున అందజేయగలము ఒకసారి ఇట్టించి చూడుడు

కింగ్ కాష్మోరి రోడ్డు

సుల్తాను బజారు

అఫ్జల్ గంజ్ కిర్ ౧౫౧

హైదరాబాదు దక్కన్

సౌభాగ్యవతి శాంతాబాయి రానడే

గోలకొండ పత్రిక
(ముఖనామ సం॥ ఆశ్వయుజ బ॥ ౨
గురువారము

గాంధి మహాత్ముడు సంస్థానములు

నేడు సాధారణముగా సంస్థానములు మహాత్మునిగాని మహాత్మునిఅనుసరించుచున్న వారినిగాని అనుమానదృష్టితో చూచుచుండుట రహస్యవిషయము గాదు. ఈ అనుమానముగుండా లోతుకు చూడగల్గినచో కనబడు మూలకారణమేమి? గాంధిమహాత్ముడు బ్రిటిషుయిండియాలో ప్రజలకు స్వాతంత్ర్యము సంపాదించు తలంపుతో శాసనోల్లంఘనము చేయువారికి నాయకుడైయున్నాడు. సంస్థానాధిపతులకు ఈ గాంధిమహాత్ముని, వారిఅనుచరులనుచూచి తమప్రజలునూడ పరిపాలనచేయు హక్కును కోరుచు ఎదురుతిరుగ వచ్చునేమోయను భయముకలదని ఊహింపవలసియున్నది. అనగా అప్పటికి సంస్థానపతులకు పరిపాలనలో తమ ప్రజలకు హక్కును అధికారమును ఇచ్చుట యిష్టముకానిదని తేలుచున్నది. ప్రజాభిప్రాయమునకు లోబడి ప్రభుత్వముచేయుట యిష్టమైన పక్షమున సంస్థానాధిపతులు గాంధిగారిని ద్వేషింపవలసిన అవసరము ఉండదు.

ఈ వివరించిన కారణములచే సాధారణముగా అనేక సంస్థానములలో గొప్ప అధికారపదవులందుండువారు గాంధి మహాత్ముని పద్ధతులను మతమును యిష్టపడనట్లున్నను, వారిలో అనేకులు విధిలేక తమ అంతరాత్మకు విరుద్ధముగానే అట్లు చేయుచున్నారని ఊహించవచ్చును. సత్యమును బహిరంగముగా చెప్పుపక్షమున మహాత్ముడు దేశమును అల్లరితో నింపించుటకై కష్టపడుచుండుటలేదనియు దేశశాంతికై వారికున్నంత హృదయావేగము మరిఎవరికిని ఉండజాలదనియు చెప్పవలసివచ్చును. సెప్టెంబరు ౨౦ వ తేదినాడు మైసూరుశాసనసభను ప్రారంభించునపుడు సభ్యులకు స్వాగతమిచ్చి ప్రస్తుత దేశస్థితిని గూర్చి చర్చించినపుడు సర్ మీర్జాయిస్మాయిల్ మైసూరు దివానుగారు ఈ విషయమునకు సరియైనసమాధానము చెప్పినవారు ఏమోమోయనుగాని లేక మనదేశము స్వరాజ్యముకొరకు పొందుటకు అభ్యంతరములు గాను విరోధములను రూపటకు గాంధిమహాత్మునివలె అక్కరైనవారు మరియెవరునుగాని లేరని చెప్పిరి. గాంధిమహాత్ముడు ప్రస్తుతము రాజకీయరంగమునందు ఉండుటవల్లనే క్రిమూశూన్యలసి న్యాయంకృతే రాదకులచే దేశము ముండకంపలలోగాని గట్టలలోగాని బడక సుంతీ తెముగా స్వరాజ్యమహాసాధము జేయుటకు అవకాశము నిలిచియున్నదను భావమును సర్ మీర్జాగారు సూచించిరి.

సర్ మీర్జాఇస్మాయిలుగారికి గాంధిమహాత్ముని పొగడవలసిన అవసరముగాని సత్యమును జెప్పుటతప్ప వేరొండుగలదని తలంచుటకు ఆధారము ఏదిగానిలేదు. సాధారణముగా సంస్థానాధిపతులు నిరంకుశాధికార ప్రియులగుటకును, క్రమవిరుద్ధమగు నిరంకుశత్వమునకు గాంధిగారు దూరులగుటకును సంస్థానప్రభువుల కొలువులోనుండు అధికారులు తక్కువవారైననేమి గొప్పవారైననేమి అర్ధమపక్షము బహిరంగముగానైనను గాంధిమహాత్ముని మతముపెడ విరోధభావము చూపవలసియుండగా మైసూరుసంస్థానపు దివానుగారు గాంధిగారిని ధైర్యముతో కొనియాడుట వలన ఇతర సంస్థానములకు మైసూరునకును గలభేదము సూచితమగుచున్నది. మైసూరులో ప్రభుత్వము ప్రజాభిప్రాయము ఏర్పరచు పద్ధతులను గమనించుచు ప్రవర్తించునట్లు ఇతరసంస్థానములలో లేదు. గాంధిమహాత్ముడు ఆశించుకోరునది ప్రజాసామాన్యముయొక్క లాభక్షేమములను గూర్చిన వివిధాభిప్రాయములను విని విచారించి ప్రభుత్వము అధికసంఖ్యాకులకు మేలగునట్లుగా వర్తింపవలయుననియే. ఈఅభిప్రాయమందు దోషమేమియు లేకుండుటయేగాక తదనుసారము ఆచరించుటవలన మేలుగలదు.

సంస్థానప్రభువులు తమప్రజల సౌఖ్యమే తమ సౌఖ్యముగానెంచు ఉదారాశయులగుచో తమ ప్రభుత్వమునకు ప్రజాభిప్రాయపు ఒత్తిడితగులుటకు అంగీకరింపవలెను. ఈకాలమున పరాజ్యములోగాని, ముఖ్యముగా, మనహిందూదేశమందలి రాజ్యములలో ఒకదానికి నొకదానికి సంఘర్షణకలుగుటకు అవకాశముతో గూడిన అనేకములగు తరగతులులేక తెగలుగలవు. మొత్తము మీద రాజ్యమంతటికిని క్షేమాభివృద్ధులు కలుగవలయునని నీ వివిధములైన తెగల విరోధములను సరిపెట్టవలసియున్నది. అందుకు ఏ ఏ తెగలవారికి ఏదేది ఎక్కువలాభకరమో ఏదేది చెడుపో కనకొనుట ముందు ముఖ్యావసరము. వాటినిబట్టి ప్రభుత్వమువారి తీర్మానము ఉండవలసియుండును. ఈ విషయమునే ప్రజాభిప్రాయము కనుగొనుట అవసరమని అందురు. దీనినే మీర్జాగారిట్లు చెప్పిరి. "అది (క్రొత్త రాజ్యాంగము) వివేకవంతులగు ప్రజలకు యిష్టమగుగాక. న్యాయబద్ధపరిపాలనము అయిష్టముపైననే ఆధారపడియున్నది."

పరీక్షకులకొక సూచన

విషయముల్లాజోత్తేవల్లివార్త
నరసన్నయ్య కారణముగారగుటగల్గినాని విద్యార్థులకు
సైతులను పీడింపుటయును విషయములను ప్రచురించినవిశేషము
లున్నట్టియేమన కష్టపడినవారికి కోర్టులున్నవి ఉన్నవి
ఖర్చు లిమ్మనిగాని పైరవీచేయుటను పత్రికలలో ప్రచురింపు
న్యాయమునకు కోరుకపోవు ధైర్యముతేకుండిన
గుర్తుగాని యుంటకే కూర్చొనవచ్చును

(గో ప సం)

బ్రిటిషు అస్సిస్టెంటు భాగపు కేంద్ర సహకార సంఘము

పై జెప్పిన సంఘముయొక్క ౧౯ వ సాంవత్సరిక నివేదికను మేము కృతజ్ఞతతో నందుకొనియున్నాము. ఈసంఘము అస్సిస్టెంటు ప్రాంతములో సహకారాభివృద్ధికి చురుకుగా పనిచేసినట్లు నివేదికవలన తెలియగలదు. ౧౯౧౦ లో ఈ సంఘము స్థాపింపబడుటకు పూర్వము ౯ సంఘములు మాత్రముండెను. నివేదనసంవత్సరములో ఒక అప్పిచ్చుసంఘము, ఒక సామానులపొదుపు సంఘము, ౯ యిండ్లసంఘములు నేర్పాటు చేయబడెను.

సభ్యుల మొత్తము సంఖ్య ౧౯౩౭ లో ౭౯౦ ఉండినది నివేదన వత్సరములో ౧౦౯౭ అయ్యెను. వాటాలవలని మూలధనముకూడ గతవత్సరములో రూ ౨౧౭౭౧౨ ఉండినది ప్రస్తుతము రూ ౨౨౧౬౩౧-౨-౦ లు అయ్యెను.

కేంద్రసంఘము క్రొత్తగా ఏర్పరచిన సంఘములలో వెస్లీహైస్కూలువిద్యార్థి సహకార సంఘము నివేదిక వత్సరములో రు ౧౯౯౨ ల వెలగల పుస్తకములతో రూ ౧౩౨-౫-౦ లు లాభము పొందగల్గుట సహకారాభివృద్ధికి ప్రోత్సాహము నీయగలదు.

కేంద్ర సంఘమువారుచేసిన ముఖ్యమైన పనులలో శివరాంపురము ఎరుకలయిండ్ల సహకార సంఘము నొకదానిని స్థాపించి ఎరుకల నాగరికతలక్షణములు యిండ్లను సమకూర్చుటయేగాక వారికి సహకార పాఠము నేర్పుటకూడ ప్రశంసనీయము. నివేదిక ప్రకారము ఆదాయవ్యయముల అంచనాలో రూ. ౨౦౦ లు లోటు వచ్చినను సంఘము ఫట్టుదలతో పనిచేయుచు ప్రజాభిమానము పొందుటచూడ దాని భవిష్యత్తు విచారపడవలసినదికాదని తృప్తితో నుండవచ్చును. గృహనిర్మాణ సహకారసంఘములలో చేరుటకు ౧౨౦౦ మందినుండి దరఖాస్తులు వచ్చుట ఉత్సాహకరము.

స్థానిక వార్తలు

స్థానిక హరిజన దినోత్సవము

హైదరాబాదు రాష్ట్రీయ హరిజనసేవక సమితివారు హైదరాబాదు పట్టణమందు ఆగస్టు ౧౯ తేదీన హరిజన దినోత్సవము జరుపుటకు ఆమోదించిన కార్యక్రమ మంతయును క్రింద నివేదింపబడియున్నది.

పారిశుధ్యత

ఈ క్రింద నుదహరింపబడిన హరిజనుల నివాసస్థలములలో సకర్త యువకులు పారిశుధ్యత కార్యక్రమము జరిపిరి. ౧ గౌలిగూడ (౨) కొండాపురము (౩) మూసాఖాన్ రిసాలా (౪) జలాలపూరా (౫) లాల్ దర్వాజ (౬) సైదాబాదు (౭) అడ్డికమెట్టు.

కార్యక్రమమునందు పాల్గొని సమాహములకు నాయకత్వము వహించిన కొందరి యువకుల నామము లీక్రింద నుదహరింపబడియున్నవి. ౧. శ్రీయుత కిష్టయ్యగారు ౨. శ్రీయుత లక్ష్మణ్ దాసుగారు ౩. శ్రీయుత పాశల బాలారాం గారు ౪. శ్రీయుత కొమరయ్యగారు ౫. శ్రీయుత బలరాం రెడ్డిగారు ౬. శ్రీయుత ఆరగె రామస్వామిగారు ౭. శ్రీయుత నరేంద్రగారు ౮. శ్రీయుత మగన్ చంద్రవేదిగారు ౯. శ్రీయుత హాకిం గనపతు రావుగారు ౧౦. శ్రీమతి హాకిం గనపతురావు సతీమణిగారు

హరిజన నివాసస్థలముల యందు తోటలు పరిశుద్ధము గావించి, మూడుకంటెల మున్నూరైదు హరిజన బాలబాలికలకు అభ్యంగ స్నానము చేయించి, ఫలహారము పంచిపెట్టిరి. కొన్ని ప్రదేశములయందు హరిజనులకు వైద్య సహాయము గావింపబడెను. పారిశుధ్యత మద్యపాన నిషేధమునకై ఉపన్యాసము గావింపబడెను.

విరాళములు

ఈ క్రింద నుదహరింపబడిన విధముగ విరాళములు ప్రోగుచేయబడెను.

౧. శ్రీయుత వామన్ నాయకు జాగిర్దారుగారి నాయకత్వమున		౨౯౬-౦-౦
౨. శ్రీమతి పద్మజాదేవిగారి నాయకత్వమున		౧౧౬-౦-౦
౩. శ్రీయుత నరసింహారాగారి నాయకత్వమున		౭-౫-౦
౪. ,, గంగాధర్ గారి	,,	౨౪-౦-౦
౫. ,, మగన్ చంద్రవేదిగారి	,,	౭-౧-౨-౦
౬. ,, కొమరయ్యగారి	,,	౧-౪-౦
౭. ,, బాబోగాం	,,	౧౪-౩-౦
౮. శ్రీయుత గణపతిరావు (అడ్వొకేటు) వకీలుగారు సభయందు చెల్లించిన విరాళము		౧౦౦-౦-౦
వాగ్దానములు		౫౦-౦-౦
మొత్తము రు.		౫౩౬-౧౧-౦

వ్యాయామ పోటీలు

సాయంత్రము నాలుగున్నర గంటలకు హరిజన యువకులకు వ్యాయామ పోటీలు ఏర్పాటు గావింపబడెను. గెలుపొందిన అభ్యర్థులకు బహుమానము లొసంగబడెను.

బహిరంగ సభ

ఆనాడు సాయంత్రము ఐదున్నర గంటలనుండి హిందూ సంఘ జరుపుటకు ప్రభుత్వమునకు అర్జీ పెట్టుకొనగ సభ ఖాస్తు చేయబడెను. కాని ఇటువంటి రాజకీయేతరమైనట్టియు మత సంబంధ మైనట్టియు సభకూడా ప్రభుత్వమువారు అడ్డముచేయగా చోటుచేసుకొన విచారకరము. దురమున ఎనిమిదిగంటల సభలో విశేషజనులు హాజరైరి. వారిలో ఎక్కువగా హరిజనులుండిరి. ఈ ఉపన్యాసములకు ముందు హరిజన సంగీతము ఏర్పాటు గావింపబడెను. సభ్యులందరును రఘుపతిరాఘవ రాజారాం భజన సలిపిరి. అంతయును పవిత్రముగా నుండెను. హరిజనబాలలు భగవద్గీతలోని కొన్ని శ్లోకములు ముఖపాఠము గావించి సభకు ఉత్సాహము కలిగించిరి. హరిజన పాఠశాల విద్యార్థినులు పాటలు పాడిరి. సభకు శ్రీయుత రామచంద్ర నాయకుగారి అధ్యక్షతతో సభ ముగిసెను.

ఈ హరిజన దినోత్సవము జయప్రదముగా జరుపుటకు సంఘములకు తమ సహాయము, విరాళములొసంగి మమ్ముల ప్రోత్సహించినవారి కందరికిని మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

వామన్ రామచంద్ర నాయకు	}	ఇక్బాల్ మిస్రీ వింద
		రావి నారాయణరెడ్డి
		యల్ ఆర్ భావ
అధ్యక్షుడు		కార్యదర్శులు

మోటారు సైకిలు మోటారులారీతో ఢీకొనుట

సైక్లిస్టు తలపగిలి చచ్చుట

సెప్టెంబరు — వ తేదీనాడు ఖాజా రహిమాన్ అను ముసల్మానుడు సయ్యద్ అబ్దుల్లా సాబును లనవాడు మోటరుసైకిలుపై ఎక్కించుకొని పోవుచుండగా బొలారం మార్గముగా పోవు ముఖ్యమైనరోడ్డును దాటుచుండగా ఎదురుగా వచ్చుచున్న లారీయొక్క మోటరు సైకిలుతో ఢీకొనెను. రహిమాన్ తలపగిలెను. అతని స్నేహితుని కి గాయములయ్యెను. ఇద్దరు బొలారం సివిలుఆసుపత్రికి గొనిపోబడిరి. రహిమాన్ దారిలోనే చనిపోయెను. రెండవవాని స్థితి ప్రమాదముగా తెలియుచున్నది. తిరుమలగిరి పర్గణా ఇన్స్పెక్టరు ప్రమాదవిషయము తెలిసిన వెంటనే అక్కడికివచ్చి డ్రైవరు దేమియు తప్పులేదని నిర్ణయించెను.

నరసింహస్వామి ఊరేగింపు

నాలాబజారు హావ్యల దేవాలయమందు శనివారము ౧౩౦ సెప్టెంబరు ౧౯౩౪ సం॥ రోజున ౬ గంటలనుంచి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి యూరేగింపు భజన సమ్మేళనములతో ప్రధానవీధుల ద్వారా బహు వైభవముగా జరుపబడెను. ఈ యుత్సవమును సుభాను ఆచార్యుల భగవద్భక్తి గల ప్రముఖులు పాల్గొని యుత్సవము విజయముగాను నయనానందకరముగాను కొనసాగించిరి.

మారేడ్పల్లిలో క్రొత్త నివాసములు

మారేడ్పల్లిలో క్రొత్తగా నివాసములు కట్టి చుకొనగో రువారికి వేర్పాటుకు సికింద్రాబాదు కౌన్సిలు ప్రయత్నించుచున్నారు. ఈ సందర్భములో దాఖలు చేయబడిన దరఖాస్తులను పరిశీలించుటకై కంటోన్మెంటు అధ్యక్షులగు మేజర్ జి టి ఫ్రేజర్ గారి అధ్యక్షతక్రింద సెప్టెంబరు ౨౨ న తేదీ పగలు ౧౧ గంటలకు కౌన్సిలు సభజరిగెను. క్రింది విషయములు తీర్మానింపబడినవి.

౧ రెండేండ్లలోగా ఇల్లుకట్టుకొనవలెను. ఆ గృహ నిర్మాణము పరిమితికి మించవలెను. మిగత భాగమును ఇంటిలో చేరి వుండునట్లు చేయవలెను. ఆరోగ్య వసతులన్నియు ఉండవలెను.

౨ ఇల్లుకట్టుటకు గ్రౌండు వేలము ద్వారా ఇవ్వబడును.

౩ అన్నిటికి అనుమానము పెట్టిన ద్రవ్యమును సమర్పించుకొనవచ్చును.

౪ ప్రహరీగోడలు కట్టుకొనవచ్చును.

౫ ... తమ తమ ఏర్పాటు చేసికొనవచ్చును.

౬ కంటోన్మెంటు వారు మూడు నెలలలో తాత్కాలికముగా రోడ్లకు నీటివసతులను కల్పించెదరు. మరియు రోడ్లలో దీపపు ఏర్పాటును గావించెదరు.

* * * *

౭ రోడ్డు వెడల్పు అవసరమైనంత లేక యుండుట వలన ఎవరెవరి స్థలములు అవసరమో వారు వారు ఖర్చులు పెంచకలయుండిరి. కాని కంటోన్మెంటు అధికారుల అనుమతి లేని వాటిని నరుకుటకు వీలులేదు. కంటోన్మెంటు వారు నిశ్చయించెదరు.

* * * *

౧౦ దరఖాస్తు దారులకు ప్లాట్లను చూపించుటకై ... మొదలుకొని ౧౦ దినములు సాయంకాలము ౪ మొదలు ౬ వరకును ట్రస్టు ఓవర్‌సీయరు ఒకరు ఉండును.

బి సెంటమ్మ మరణమునకై దుఃఖము

సెప్టెంబరు ౨౮ వ తేదినాడు సాయంకాలము ౬½ గంటలకు హైదరాబాదు టి యస్ ... రెడ్డి మొదలుగు శ్రీ॥ శ్రీ॥ బి సెంటమ్మగారి మరణమువలన కలిగిన చింత ఎరుకను తెల్పుటకై ... అయ్యంగార్ యం ఏ బి యల్ గారి అధ్యక్షత్వమున ... అనుకూలురు ... ఆమె ... సేవ కొనియాడిరి. ... గారు అందరు ఒక గంటసేపు వివరముగా ఉపన్యసించిరి. తర్వాత సంతాపమును తెలుపు తీర్మానమును అందరును నిలుచుండి అంగీకరించిరి.

కాలి నడక యాత్రికుని గూర్చి కొత్వాలు సా॥ గారు

౨౫ అక్టోబరు ౧౯౨౨ న నాడు హాజి మహమ్మదు అబ్దుల్ ఖాదరు సా॥ గారు [హైదరాబాదు వాస్తవ్యులు] నిజాం రాష్ట్రమంతటను కాలినడకను ప్రయాణము పూర్తి చేసి తిరిగి వచ్చియుండిరి. రాజాబహద్దరు కొత్వాలు సా॥ గారు దగ్గర బయ్యబడమేగాక ప్రయాణికుని డైరీలో ఈ క్రింది విధముగా వ్రాసిరి. "మౌల్వి హాజి అబ్దుల్ ఖాదరు సా॥ [కాలినడక] గారు నావద్దకు వచ్చినారు. వారు యూరోపు, ఈరాకు అరేబియా మక్కా మున్నగు దేశములయందు ప్రయాణము చేసినారు. వారి శక్తిసామర్థ్యములు ప్రశంసింపదగినవి. మరొకరుగా వలెనే ఇతరులుగూడా చేయుటకు ప్రయత్నించెదరుగాక"

యువరాజుగారి రాక

హైదరాబాదు నవాబ్ ఆజంజా బహదర్ గారు త్వరలో బొంబాయికి రావచ్చుననియు వచ్చుటకు ఇక్కడికి వచ్చెదరనియు తెలియుచున్నది.

జటప్రోలు సంస్థానములో దసరా వేడుకలు

(ఒక విలేఖరి)

కొల్లాపురము ౧ ౧౦-౩౩ —

ఈ దసరా వినోదములు శ్రీ సురభివంశీయుల కనాది నుండి వచ్చుచున్న యాచారమై యుండుట లోకవిదితమే. అంతు కీర్తిశేషులైన శ్రీరాజా వేంకటలక్ష్మారావు బహద్దరు వారి పరిపాలనమందు దసరా మహోత్సవముల కధిక ప్రాధాన్యత యివ్వబడినది. నేడు శ్రీరాణీగారును ఆచారసంప్రదాయ ననుసరించి మైనరు రాజాగారగు శ్రీ కుమార రాజా వేంకట జగన్నాథరావు బహద్దరువారిచే నిందుకెనను కొరంతలేక సర్వవిధముల జయప్రదముగ నీయుత్సవము లను జరపిరి. ప్రథమమున భేతాళపూజయును, వెనుక రథాశ్వ యుద్ధ పూజలును, నవమిదినమున క్రమముగ నడిచినపిమ్మట దశమిరోజున యాశేషింపు మహోత్సవమును దర్బారుసభయును గావింపబడియెను. ఏకాదశినాడు రథోత్సవము. ఈదినములలో జప్ఠ్ర హైదరావు వేడుకలు గుఱ్ఱపు పందెములు బంతియాటలు ఇత్యాది వినోదంబులనేకంబులు చూపరులకు వేడ్క జనించునట్లు జరుపబడినవి. ఈ మహోత్సవములను జూచి యానందించుటకు గామ ... మొదలుగాగల పట్టణముల నుంచి వచ్చిన జనసంఖ్య వేలపై నుండునని చెప్పుట అతిశయోక్తి కాజాలదు. శ్రీరాణీగారి పరిపాలనమున గ్రామమంతటను నీటికుళాయిలును విద్యుద్దీపములును సమర్పబడియుండుటచే వచ్చిన ప్రజలకు మిక్కిలి సౌఖ్యంబును ఆనందంబును మిక్కుటంబయ్యె. వేయేల సర్వవిధముల ప్రజాసౌకర్యార్థమై పాటుపడుచున్న శ్రీరాణీగారి పాలనమున నీటియపూర్వవిషయము లనేకంబు లుండుటంజేసియు సంస్థానమందెచ్చట చూచినను మహదానందము శాంతము సౌఖ్యము ఐకమత్యము ఇత్యాది కట్టుబాట్లు ప్రబలియుండుటంజేసియు నీసంస్థానము ధన్యతగాంచినది.

అందరిలోను గాంధి యొకడే

విరోధములను తీర్చగలవాడు

మైసూరు దివానుగారిమాట

సెప్టెంబరు 30 వ తేదినాడు మైసూరు దివానగు సర్ మీర్జా ఇస్మాయిల్ గారు మైసూరు శాసనసభలో క్రొత్తగాను వచ్చిన సభ్యులకు స్వాగతమిచ్చి ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి చాల దీర్ఘోపన్యాసము గావించిరి.

మొదట 'తెల్లకాగితమును' గూర్చి వివరించు సందర్భమున ఇప్పుడు అన్నియు మార్చలేననియు బ్రిటిషుదేశము వారి కొలనిలు ప్రజాస్వామిక ప్రభుత్వమును జయప్రదముగా నడిపింపగల్గియుండె యూరపులో "నియంతృ" పద్ధతి ప్రబలుచుటయే మార్పునకు లక్షణమేననియు తెల్పిరి. మరియొకమాట్లు ఏమనగా రాజకీయవిషయములలో పరస్పరము ఏమియు భావముతోనక సంభాషించుట. సర్ సేమ్యుయల్ హోరుగారు ఈవిధముగ "తెల్లపత్రమును" గూర్చి జరిపిన చర్చలలో అడిగినప్రశ్నల కన్నిటికిని జవాబుచెప్పుట ప్రశంసనీయము. దివానుగారు రాజప్రతినిధిగారినిగూడ ప్రశంసించిరి.

"తర్వాత యిండియాకు ఎట్టి రాజ్యాంగము మంచిదను చర్చను దివానుగారు చేసిరి. ప్రజా ప్రభుత్వమే మంచిదనిగాని ఏకప్రభుత్వము (Desqotism) మంచిది కాదనిగాని తలచగూడదనియు మొదటయిచ్చిన రాజ్యాంగమును ఒప్పుకొని అందు లోపమేదైనయుండునో దానిని భవిష్యత్పరిస్థితుల కనుకూలముగా సవరించుకొను పద్ధతి మంచిదనియు చెప్పిరి. ఇప్పుడు ఇండియాలో భారత విదేశీయ సమస్య, అల్పసంఖ్యాక సమస్య యిట్టివన్నియు గమనించినప్పుడు బ్రిటిషువారు యిండియాకు ప్రస్తుతస్థితిలో ఈభేదముల నన్నిటిని ఆలోచించి మంచి రాజ్యాంగమునకు పునాది వేయుచున్నారని తెలియగలదు అని సర్ మీర్జాగారు తమ అభిప్రాయముగా చెప్పిరి. ఈ సందర్భమున గాంధిగారివలన కావలసిన సాహాయ్యము చాల కలదని యిట్లు చెప్పిరి:

"ఈసందర్భమున మన చిక్కుల నన్నిటిని దీర్చి స్వరాజ్యమునకు మూలాధారమగు నూతన ప్రకృతి పడిగలదో దానిని పొందుటలో మనకు తోడ్పడగలవాడు అందరిలోకి ఒకడు మాత్రము ఉన్నాడని చెప్పుటకు నాకు కుతూహలముగా నున్నది. గాంధిమహాత్ముడు రాజకీయములను సన్యసించవలయునని తలచువారిలో నేనొకడనుగాను. అట్టి సత్యయుతుడైన నాయకుని సలహా ఇండియాకు యిప్పటి సమయములోవలె మరి యెప్పుడును అవసరమై యుండలేదు. మహాత్మునికి ఈ దేశములో ఉన్న పలుకుబడి అసమానము. వారు శాంతికాములును, దృఢమైన దేశభక్తి కలవారునుమాత్రమేగాక దీర్ఘదృష్టియు, వివేకమునుగల్గి రాజ్యము పాలింపదగినవారు. ఈదేశములో విరుద్ధముల నన్నిటిని ఒకటిగాచేర్చి వాటిని ఐకమత్యముతో స్వరాజ్యమునకు పోవు దోవలోపెట్టి ముందుకు నడుచుటకు ప్రేరింపగలవారు గాంధి అంతటివారు మఱిఎవ్వరును లేరని నాకు తోచుచున్నది. ఇండియాకును గ్రేటు బ్రిటనుకును మధ్య మిత్రభావమును స్థాపించుటకు యితరుల కెవ్వరికినిగాని లేని శక్తి మహాత్మునికి కలదు. ప్రభుత్వమువారికి మహాత్ముడు శక్తివంతుడగు సహాయుడుగను గ్రేటు బ్రిటనుకు సర్వవర్తియగు మిత్రుడుగను నుండగలడని నాకు సమ్మకముగలదు. ఈస్థితిలోవారు రాజకీయములను సన్యసించునట్లు చూపకుగా తొలగిపోయెను. పలుమ రాజకీయరంగమంతేయు స్వయంభూనాయకులన (తమ్ముతామేనాయకులనుగా చేసికొన్నవారు) తోసివట్టి ఆలోచనలు చేయుచు కొంతు తప్ప మార్గములో పడుటయేగాక దేశమునంతేయు తప్పుమార్గమున నడిపించువారితోను పడవచ్చు."

ఇట్లు మహాత్ముని ప్రశంసించి దివానుగారు సంస్థానపతుల హక్కులజోలికి బ్రిటిష్ఇండియావారు రానిపక్షమున చాల సంస్థానములు ఫెడరేషనులో చేరగలవనియు అర్థికాభ్యంతరములనుకూడ తొలగించు విషయము శ్రద్ధతో ఆలోచింపబడుచున్నదనియు చెప్పిరి.

అభువకు మైసూరు సంస్థానమువారు కట్టవలసిన కప్పములో నూటికి ౫ వ వంతు అనగా రూ ౧౦౧/౨ లక్షలు మాఫీ చేయవలయునని ఈ దుకాంను పెట్టిసభయందు దేవిడ్సనుకమిటీ వారును చెప్పిన శిఫారసును ఇండియా ప్రభుత్వమువారు త్రోసివేసినందుకు దివానుగారు చింత తెల్పిరి. అంతేగాక బెంగళూరు సీవిలుమిలిటరీ భాగమును మైసూరు ప్రభుత్వమువారి వశము చేయ బడనందుకున్న చింతను వెలిబుచ్చిరి.

పాటియాలలో ౧౭ పండ్ల శిక్కుహత్య

పాటియాలలో రాజేన్ద్రలాన్సర్సు యొక్క రెజిమెంటల్ క్వార్టర్లలో నుండు ఒక సిక్కుజమాదారుడు ఎక్కడికో క్యాంపుపై వెళ్లియుండెను. అతనికుమారుడు ౧౭ పండ్ల సిక్కుయువకుడు మెట్రిక్యులేషన్ పరీక్షకు చదువుచు తన గదిలో కూర్చుండియుండెను. అప్పుడు ఎవరోనల్గురువచ్చి పిల్లవాని మెడ నులిమి తలవిఱిచి వెళ్లిపోయిరి. ఇది మఱునటి ఉదయమున యింటివారు గదిలో చూచునంతవరకు ఎఱుగరు. చంపినవారు యువకుని మరియొకరని పొరపాటుపడి చంపినట్లు నమ్ముచున్నారు.

లాధన్పూరు నవాబుగారికి ఎట్లో చావుతప్పుట

విమానము చెట్టులోపడి విఱుగుట

రాధన్పూరు నవాబుగారు ఒక విమానములో రాజకోటకుపోయి తమ నగరమునకు తిరిగి వచ్చుచుండిరి. ఆ విమానము పైకెక్కునప్పుడు తలక్రిందుగా చెట్టుపైబడి విఱిగెను. దైవవశమున ప్రభువుగారును విమానమందుండిన ఇతరులును కొద్దిగాయములతో తప్పించుకొనిరి.

నేపాళ రాణీసాహెబుగారి ఆపరేషను

తృప్తికరముగా జరుగుట

నేపాళ మహారాజగారి కోడలగు రాణీసాహెబగారికి సెప్టెంబరు ౨౧ వ తేది ఆపరేషను చేయబడెను. రాణీసాహెబగారి నాలుక అందరికి యున్నట్లు లేనందువలన ఆపరేషనుఅవసరమయ్యెను. బొంబాయి డాక్టరు అగు ముల్గాంకర్ గారిసహాయముతో డాక్టర్ సౌతర్ గారు ఆపరేషను జరిపిరి. అంతయు సరిగానుండునో రాణిగారు మూడు వారములలో తెల్పుకొనవలెననియు. చెడ్డపదార్థమేమియు లేదనియు, చికిత్స తక్కువ క్లోరోఫారము ఉపయోగించి డాక్టర్లుఅందనునుండి తెచ్చిన నైట్రస్ అక్సైడ్ గాస్ ను (ప్రాణవాయువు) ఎక్కువ ఉపయోగించి శస్త్రములేక యలక్ట్రీసూదితో నేచేయబడెననియు సౌతర్ గారు చెప్పినారు. అయినను అర్ధమండలము ౧౦రోజులైనను రాణీగారు మాటలాడ వీలులేదు.

కొచ్చినులో మంగలిసమ్మె

వృత్తిపన్ను ఫలము

కొచ్చిను మునిసిపాలిటీవారు ఒక్క నాపాయ పై పన్నుఛార్జీ చెల్లించిన మంగలివారేగాని మంగలివృత్తి చేయుచుండరాదని విధించినందువలన మంగలివాండ్లకు కోపమువచ్చి ఒకరోజు గమ్మెకట్టిరి. వారు సభచేసి క్రొత్తపన్నుని మునిసిపాలిటీవారు రద్దుచేయవలెనని తీర్మానించిరి.

మైసూరు దసరా ప్రదర్శకులసభ

మైసూరు సెప్టెం 30:—

మైసూరు దసరా ప్రదర్శకుల ఏడవ వార్షిక సమావేశము నిన్న ప్రదర్శనావరణమున జరిగెను. వి. యల్. ధనరామగారు అధ్యక్షతవహించిరి. ప్రదర్శకులకుగల అసౌకర్యము లన్నింటిని ప్రభుత్వమునకు నివేదించుచు నొక తీర్మానము గావించిరి. తమసంఘమున కీయేటికి క్రొత్త కార్యవర్గము నెన్నుకొనిరి. వి. యల్. ధనరామగారు అధ్యక్షులు. జి. ఆర్. జోషియరుగారు ఉపాధ్యక్షులు. మిశ్రిమల్ గారు కోశాధికారి వి. వి. సుబ్బారావు, కె. వెంకటాచార్ గార్లు కార్యదర్శులు.

అక్టోబరు ౪ వ తేదిని ప్రదర్శక సమాజమువారు విందుచేసెదరు. దానికి దివానుగారిని రావలసినదని కోరుచున్నారు.

మైసూరు శాసనసభ

మైసూరు అక్టోబరు ౨:—

మైసూరు శాసనసభయందు నేడు కొందరు సభ్యులు, బెంగుళూరు మునిసిపలు సభ్యులును, అడ్వకేటులును అగు వెంకట పతేయ్యగారిని బ్రిటిషు ప్రభుత్వమువారు అరెస్టుచేసినందున మైసూరు సంస్థాన ప్రజల హక్కులకు భంగము కలుగుచుండుటను గూర్చి చర్చించుటకు అడ్జర్న్మెంటు ప్రతిపాదన గావింపదలచిరి. కాని అధ్యక్షుడగు దివానుగారు అది అత్యవసర విషయము కాదని నిరాకరించిరి.

వెంకట పతేయ్యగారిని సిందాపూరు మేజస్ట్రేటు క్రి. లా. స. చట్టము ప్రకారము గత ౨౭ వ తేదీన 18 నెలలు శిక్ష విధించియుండెను.

క్యాంబే రైతులకు రూ ౧౨౫,౦౦౦ ల మాఫీ

రైతులనుండి బాకీగా రావలసి యున్న రూ ౧౨౫,౦౦౦ లను ఘ. వ. క్యాంబే నవాబుగారు తమ పుట్టినదిన మహోత్సవపు దర్బారులో మాఫీ చేసిరి.

మొగలాయి కథలు

చస్తామంటే ఫురసతులేదు

మొగలాయి చక్రవర్తి జహాంగీరుపాదుషా గారు కాశ్మీరం దగ్గర దంగాను వారొకనాడు నగరము లో ఏనుగు అంబారీ ఏనుగుమీద వెళ్ళుచుండిరి. ఆ కాలపు వస్త్రములు వన్నెపూసాల కట్టుకొని వచ్చేవారు అందుచేత ప్రజలంతా వీధుల నిండు గుంపులు గుంపులుగా చేరి సరాసరి దర్శనార్థము గంటలకొలది నిరీక్షిస్తూ వుండేవారు. పాదుషాగారు బయటికి వెళ్లినారంటే వేలకొలది రూపాయల సంచులు ప్రక్కన పెంచుకొని వెళ్లే వారు. పోవుచుండగా ఒకచేత ఒకచేత పిడికిళ్లకొలది రూపాయలవర్షము కురిపించేవారు. బీద వారిలో వానవెనక చిక్కు అంతా యుద్ధం జరిగేది. ముందు చేతిలో పడ్డవారికే రూపాయలు దొరికేవి. యీలాగా వారు వెళ్లుచుండగా నొకచోట పక్కన చెట్లక్రింద సాయీలపైన ముష్టియుద్ధము జరుగుచుండేది. ఇట్లుండగా యుద్ధముచేస్తూ వుండంగా ఒకమూలగ నిమ్మళంగా ముగ్గురుమనుష్యులుకూర్చుని యున్నారు. బట్టలు చినిగినవి. ఒళ్లంతయు దుమ్ముతో నిండింది. శరీరమంతయు మురికి. ఈగలు ఝుమ్మని ముసురుకొను చున్నవి. వాటిని తోలుకోరు. కాలు కేలు కదలించరు. నల్లమందు తిన్నవాండ్లవలె వున్నారు. చక్రవర్తి వస్తున్నాడనే స్మరణముకూడలేదు. తలయెత్తైన చూడరు. చక్రవర్తి దృష్టివారిపైన బడింది. అయనకేమి తోచిందో ఏనుగును వారిముందర నిలుపుమన్నాడు. రెండుమూడు నిముషాలు అలా నిలిచినాడు. జాలంతో అనుగ్రహమూర్తిగా చూచినారు. కానివాండ్లు నాగొడవేమియున్ని పట్టలేదు. పాదుషా కొంచెము వారు పాదుషాను చూచిన యోగాలలోకూడ వారిముందు నిలిచినా పలుకరించే ఆశలేదు. పాదుషా వారిని పలుకరించి నాడు. జవాబులేదు. ఏమిమీరాకేమి. యింత ప్రశాంతంగా వున్నారని అడిగినాడు. "మాజూర్" అన్నాడు అందులో ఒకడు మాత్రము. ఎంతసేపో మతిపోవులో ఏమిటని ఆశ్చర్యంకలిగింది పాదుషాకు. వారిని వెంటరమ్మన్నాడు. "చేతకాదు" అన్నాడు ఇంకొకడు. చోబ్దారుకు చెప్పినాడు వారిని నడిపించుకొని రమ్మని. "నీవేనడపు మాబదులు" అని మూడవవాడు అన్నాడు. చోబ్దారుతో వీరు దానికి ఒక్కమాటకూడ ఖర్చుపెట్టనిష్టము లేనివారు. కొంతదూరము పిలిచి జైదరయాక్టి నాడు చోబ్దారు. శరీరము చెక్కలుపోయినా నరే నాకు నడవబుద్ధిలేదు. తుదకువారిని నొకబండి లో వేసినారు. నబుజారుగారు దేవిడీచేరిన తర్వాత యీ మనుష్యులకు ఒక చిన్నదైన బంగ్లాఖాలీ చేయించినారు. అందులోదిని సకలము సిద్ధముచే యించినారు. ప్రైవాసి పహారా యిచ్చినాడు యీనగరములో పోమదిపోతు లైనవారు యీ బంగ్లాలో వచ్చివుండవచ్చునని ఇంతమాత్ర అవకాశము కలిగితే యింకేమి చెప్పవలెను ఒక వారములోపల ౧౦ వేలమంది ఆబంగ్లాలో జమా అయినారు. వజీరేఆజమ్‌గారికి పాదుషావారి ఆజ్ఞ నచ్చలేదు ఇదేమి నగరము జనులంతా ఒక్కొం పదివూటలలో సర్కారీ బంగ్లాలు దీనికే ఖర్చుపెట్టేస్తేయింకా మొ్గాలని వజీరుగారి తోమనవి చేసినాడు 'అయితే ఏమివుపాయం' అన్నారుసర్కారు ఇంతమందిలో నిజమైన సోమరులెవలో వారికే మీసర్కారు వర్తిస్తుందికాని దొంగసోమరులకు కాదు దానిని మీరు నాను సుకొన్నాడు వజీర్‌సాహెబ్. అయితే మెళ్లగా గుర్తుపట్టవలె నిజమైన సోమరులను అన్నారు సర్కారువారు. ఆపనినేనుచేసి తమకు తెలుపుకొం దునుఅని లేచి మంత్రిగారు సోమరిబంగ్లాచుట్టు నగడ్డి సామానులు పెట్టించి నాలుగుదిక్కులు మను ష్యులువచ్చిపోవుటకు మాత్రము దారినిడిచి వాటి కి అంటుపెట్టించినారు. అగ్నిజ్వాలలు బంగ్లాను చుట్టుకొన్నవి. వచ్చిన సోమరిపోతులంతా గబగబా గుంపులు గుంపులుగా బయటికివచ్చి బ్రతుకుజీవుడాఅని పారిపోయినారు. అగ్ని బంగ్లాలో ప్రవేశించింది. ఇంక బంగ్లాలో యెవరున్నూ లేరుకదా అని వజీరుగారు అగ్నినివెంటనే ఆర్పించినారు. పాదుషాగారిని పిలుచుకవచ్చి వారితోకూడ బంగ్లాలో ప్రవేశించి గదిగదీ పరీక్షించినారు. ఒక గదిలో మన ముగ్గురు ఫకీర్లు మాత్రము యథాప్రకారము కూర్చొని వున్నారు. వారిలో ఇట్లు ముక్తసరుగా సంభాషణజరుగుతూ వుంది. ఒకడు—ఎందుకో చాలవుక్కంగా వుంది నేను అనవాడు—ఎందుకోరా నాకూ కొంచెము కాకతగులుతూవుంది.

మూడవవాడు—(తనపై యోగమైన కోప ముతో) ఓరేయీ—మీకేమొచ్చింది తెగులు. ఎందుకరుస్తారు. కొంతానిమ్మళంగా నన్ను వుండనియ్యకూడదా?

సర్కారువారు వజీరుగారు పరస్పరసంభాషణనుచూచి నిర్ఘాంతపోయినారు. తుదకు పాదుషాగారు యిట్లా సెలవిచ్చినారు.

"ఓరీ! మీకు మనసుపై ప్రీతిగాని ఆశగాని లేనట్లుంది. ఇట్లుబ్రదుకు బ్రతికేదానికన్న చావ కూడదాపమి"

అంటే వకడట్యా కొంచెముతలయెత్తి కూర్చున్నచోటునుంచీ జవాబిచ్చినాడు.

"నాకాలమంతా ఎంతోమందిమనుష్యులు కావలెనో తెలుసునా ఆపని తొందరగా యేమున్నా అవుతుందా అంతపరిశ్రమకు మేము వోపుకుంటూనా. మాకు చస్తామంటే ఫురసతులేదు."

జాబులు

చిత్రప్రదర్శనములు

హైదరాబాదు చిత్రశాల

మన పురాతత్త్వశాఖవారి దయవలన గులాబ్ చంద్ అను ఎల్లినవాడొకడు చిత్రప్రదర్శనములను బాగెఆమలో ప్రదర్శించుచున్నారు. నాకున కొంత దానిలో సరదా ఉండబట్టి చూతమని వెళ్లితిని. వారి కేటలాగు వెంటబెట్టుకొని అన్నింటిని జూచితిని. చూచినతర్వాత రెండువిషయములు నాకు స్ఫురించినవి. ఇతడు ప్రదర్శించిన చిత్రము లకు చాలా వెలపెట్టినాడు హైదరాబాదులో చేపూళులున్నారని అతడు తలచినాడేమో. లేక ఇంగ్లాండుపోయి ప్రదర్శించిన కొందరు షికారీలు దొరకుచుండిరేమో! ఇతడు ప్రదర్శించినవాటిలో కొన్నిటిధర చూడగా నా కాశ్చర్యము కలిగినది. నంబరు గాండీవము. దానిధర ౬,౦౦౦ కల్దారులట. నేను ౬ రూపాయిల కిచ్చిన తీసుకుందునేమో! అయితేనా తెలివితక్కువయేమో లేక నాదారిద్ర్య కారణమేమో యి ట్లు చెప్పుటకు. ఇదేగీతగా నంబరు ౧౬ ఒక నవాబు హోలీఆట ఆడుచున్నాడు. ధర ౨,౫౦౦ కల్దారులు. యిప్పటి చిత్రములు హైదరాబాదులో తండోపతండములుగానున్నవి. సం. ౧౧౬ ఎంత ధరయోయని చూచితిని. కేటలాగులో చూపింపలేదు. అదేనంబరువంటిది ఏమిన్ని భేదము లేదు. ఒక గీతలోకూడ భేదములేదు. దానిని ౩ రూపాయిలు హోలీలకు కొనియుంటిని.

రెండవవిషయమేమనగా ప్రదర్శించినవాటికన్న మించిన సుందరచిత్రములు హైదరాబాదులో ౧౦, లేక ౨౦ రూపాయిలలోనే దొరకు చున్నవి. ఈ ప్రదర్శకుడు మన పురాతత్త్వశాఖవారు హైదరాబాదులో కొనినచిత్రరువులు ౧౦–౨౦–౩౦ రూపాయిలవే అనివిని గుండెలు బాదుకొని ఇంత అగ్గువనాఅని దంగైపోయి యింతవరకే ౧౦౦–౨౦౦ విలువగల హైదరాబాదులో ౭౦—౮౦ చిత్తరువులు కొనినాడట. ఒకటివారు వేల కొన్నవచ్చు చున్నారిచ్చుటకి మన పురాతత్త్వశాఖవారు ౧౦,౦౦౦ రూపాయిలు ఖర్చుపెట్టిన మనప్రదర్శకుడు ౧౦౬౯ కమ్మన్ల పటములను కూర్చినవారగుదురు. హైగా మన నగరమునుండి యింత అగ్గువగా నతడు కొని బయటవాటిని ౨౦ అంతలు ౧౦౦ అంతలు ధరకు అమ్ముకొననిచ్చుట మనలోపమే. ఇకనైనను మన పురాతత్త్వశాఖవారు హైదరాబాదులో దొరకు చిత్రములను, అపూర్వవస్తువులను వెంటనేకొనిన అవి మన నగరమునందే నిలిచిపోయి మన జనులకు ప్రోత్సాహకరముగా నుండును.

ఇప్పటికేని కాలము మించినదికాదు. అన్ని దాననిచేయుచున్నాను.

నాః [illegible]

REG No N 45

Reg No M 2185

(STAMP)

Printed and published by ... Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Editor K. Balakrishna Reddy